

డైరీ ఆవిష్కరిస్తున్న హైకోర్టు జస్టిస్ డాక్టర్ గురిజాల రాధారాణి తదితరులు

కుల మతాలతో సాధించేదిమీ లేదు

● హైకోర్టు జస్టిస్ డాక్టర్ రాధారాణి

కవాడిగూడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కులాంతర, మతాంతర వివాహాలతోనే నూతన సమాజం నిర్మితమవుతుందని తెలంగాణ హైకోర్టు జస్టిస్ డాక్టర్ గురిజాల రాధారాణి పేర్కొన్నారు. కులనిర్మూలన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్కులో కులాంతర, మతాంతర వివాహితుల మేళా 52 వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కులనిర్మూలన సంఘం డైరీనీ ఆవిష్కరించి, పలువురు కులాంతర మతాంతర వివాహం చేసుకున్న వారికి సన్మానం చేశారు. కార్యక్రమానికి జస్టిస్ రాధారాణితోపాటు టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ మెంబర్, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపసంచాలకులు డాక్టర్ ఎస్‌వీ సత్యనారాయణ, మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షులు బి.సాంబశివరావు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, సంఘం మాజీ అధ్యక్షుడు గాంధీ, జేవీవీ జాతీయ సలహాదారులు టీవీ రావు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు టి రమేష్, కులనిర్మూలన సంఘం గౌరవ అధ్యక్షురాలు గుత్తా జ్యోత్స్న, కులనిర్మూలన సంఘం అధ్యక్షుడు ఎండీ వహీద్, సీనియర్ జర్నలిస్టు తులసీచంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ రాధారాణి మాట్లాడుతూ, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో మనుషులందరూ సమానం కాదనే భావన ప్రతిఒక్కరిలో నెలకొందని, కులమతాలతో భారతదేశ ప్రజలు సాధించింది ఏమీ లేదని పేర్కొన్నారు. కులమతాలను విడనాడి అభివృద్ధి వైపు పయనించాలని ఆమె పిలుపునిచ్చారు. స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు కులాంతర మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించి రూ. 10లక్షలు ప్రోత్సాం అందించాలని అన్నారు. ఆ దంపతుల పిల్లలకు రెండు శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కులాంతర మతాంతర వివాహం చేసుకున్న వారు పాల్గొన్నారు.

మహిళలు కరాటేలో శిక్షణ పొందాలి



విద్యార్థులను అభినందిస్తున్న సినీ హీరో సుమన్

మియాపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మహిళలపై జరుగుతున్న అఘాయత్యాలు, లైంగిక వేధింపులు నివారించాలంటే రాజ్యాంగం సవరించి చట్టాలను కఠినతరం చేయాలని సినీ హీరో సుమన్ అన్నారు. మియాపూర్ మయూరినగర్‌లోని ఇంటర్నేషనల్ సైక మార్షల్ ఆర్ట్స్ అకాడమీని ఆయన యజమాని అశోక్‌చక్రవర్తి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయనకు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా న్యాయస్థానాలు, చట్టాలు వేగవంతంగా పనిచేయాలని అన్నారు. బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ పొందాలన్నారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాధనికులు రాజగోపాల్‌రావు, నారాయణరావు, కిషోర్‌కుమార్, రావి మురళీ, వీవీబి నాగేశ్వరరావు, రామరాజ్, రంగారావు, ప్రేమ్‌కుమార్, రాజేంద్రప్రసాద్, మోహన్‌రావు, రఘురామరాజ్, రామిరెడ్డి, ఇంజం రవికుమార్, శ్రీనివాస్, శివరామకృష్ణ, భాస్కర్‌రావు, రాఘవేంద్రరావు, వినోద్, రామరాజ్, రామకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 100 మంది చేరిక



కార్యక్రమంలో బండి రమేష్, తదితరులు

అల్లాపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సఫ్దార్ నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు సమక్షంలో అల్లాపూర్‌కు చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బీ-బ్లాక్ అధ్యక్షుడు వేణు, సంతోష్, పలు డివిజన్ల కాంగ్రెస్ ప్రెసిడెంట్లు రమేష్, ప్రవీణ్, నర్సింహ, కృష్ణ, మధు, మల్లికార్జున, శివ, అరుణ్, రజిత, లక్ష్మి, అరవింద, రేణుక, ప్రేమలత, సంధ్య, అరుణ, వరలక్ష్మి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్, నాయకులు, అసోసియేషన్ సభ్యులు

ఓల్డుబోయినపల్లి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): హస్మత్‌పేట్ మోడల్ మార్కెట్ వద్ద శుక్రవారం పారామెడికల్ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, మక్కల నర్సింగ్‌రావు, అసోసియేషన్ నిర్వాహకులు డా. సుధీర్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం ఇవ్వాలి

● సీఎం రేవంత్‌రెడ్డికి ఆర్.కృష్ణయ్య లేఖ

రాంనగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : నామినేటెడ్, కార్పొరేషన్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం పదవులు ఇవ్వాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య శుక్రవారం లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం బీసీ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, మార్కెట్, దేవాదాయ కమిటీలు, ఇతర నామినెటేడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలు మద్దతు ఇచ్చారని, పార్టీలోని సమర్థులైన నాయకులకు పదవులు ఇవ్వాలని కోరామన్నారు. వచ్చే బడ్జెట్‌లో బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఇంజనీరింగ్ విద్యార్థులకు పూర్తి ఫీజు మంజూరు చేయాలని, బీసీ బంధు పథకం ప్రవేశపెట్టి బీసీ కుటుంబానికి 20 లక్షలు మంజూరు చేయాలని, మంత్రివర్గంలో 50 శాతం కోటా బీసీలకు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరామని ఆయన తెలిపారు. ఇటీవల సీఎం ప్రకటించిన నలుగురు ప్రభుత్వ సలహాదారులలో ఒక్కరూ బీసీలు లేకపోవడం బాధాకరమన్నారు.

రాజ్యాంగం అమలైతేనే పేదలకు న్యాయం

● బీఎస్పీ అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం ఎంతో పవిత్రమైందని, అందులోని నిబంధనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో శుక్రవారం నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పటిష్ఠమైన రాజ్యాంగం వల్లనే భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందన్నారు.

నిత్యావసరాల పంపిణీ



రంగారెడ్డి జోన్ టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీజీఎం ఆనంద్ శనివారం కేపీహెచ్‌బీలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, జీఎం ఆంజనేయులు, డీఈలు చక్రవర్తి, గరుత్మంతరాజు, యూనియన్ నాయకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి)



జీడిమెట్లలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



మియాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు



చందానగర్‌లోని ఈనాడు బ్యాంక్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బ్యాంక్ మేనేజర్ గోపీచంద్, బ్యాంకు డైరెక్టర్లు, ఉద్యోగులు



అంబేద్కర్ వర్సిటీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న వీసీ ప్రొ.సీతారామారావు

త్రివర్ణ శోభితం

శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడవాడలా త్రివర్ణ పతకాలు రెపరెపలాడాయి. ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల వద్ద ప్రజాప్రతినిధులు, వివిధా శాఖల అధికారులు, కాలనీల అసియేషన్‌రులు, కాలనీల అసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయాలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

(జోన్ బృందం, ఆంధ్రజ్యోతి)



కుత్బుల్లాపూర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ఆర్ఓ మహేందర్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌతమ్, అధికారులు



దుండిగల్‌లోని రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 75 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



మియాపూర్‌లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, తదితరులు



మియాపూర్ నాగార్జున ఎన్‌క్లేవ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



గచ్చిబౌలి గోపన్‌పల్లిలోని జాతీయ జెండా ఆవిష్కరణలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



శేరిలింగంపల్లి జోన్‌ల కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న జోనల్ కమిషనర్, కార్పొరేటర్లు



లింగంపల్లి జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్



చందానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జనసేన నాయకులు



రాయదుర్గంలోని పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా



జేఎన్‌టీయూ యూనివర్సిటీలో జెండాను ఆవిష్కరిస్తున్న వీసీ కట్టా నర్సింహారెడ్డి



అల్లాపూర్ డివిజన్ వివేకానంద కూడలిలోని జెండా ఆవిష్కరణలో కార్పొరేటర్ సబీహా బేగం



దేశ నాయకుల వేషధారణలో బాలానగర్ డివిజన్ సాయినగర్ సెయింట్‌మేరీ హైస్కూల్ విద్యార్థులు



గోకుల్ ప్లాట్స్‌లోని రోడ్డు నెంబర్ 19లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న స్థానికులు



గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏఈ చైతన్యభార్గవ్, సిబ్బంది



వెంకట్‌రామ్‌రెడ్డినగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్



శ్రీఎన్‌క్లేవ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జీడి మెట్ల కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి



కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్, సిబ్బంది



గచ్చిబౌలి కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన డీసీపీ డాక్టర్ వినీత్



జీడిమెట్ల వినాయక్‌నగర్‌లో జెండాను వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని తెలుగు యూని వర్సిటీలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు



కొంపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి



సూరారం పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీఐ వెంకటేశ్వరరావు, సిబ్బంది



బాలానగర్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, నాయకులు



ఫతేనగర్ వార్డు కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో కార్పొరేటర్ సతీష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు



కుత్బుల్లాపూర్ గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్‌గౌడ్



పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఐ ప్రశాంత్, సిబ్బంది



బాలానగర్ డివిజన్ ఇందిరానగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి రమేష్, నాయకుడు మధుగౌడ్ తదితరులు



ఫతేనగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో కాంగ్రెస్ ప్రొటోకాల్ కమిటీ కార్యదర్శి సూరజ్ తివారీ, సీనియర్ నాయకులు రాజామదిరాజ్



జోనల్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండావిష్కరణలో మాట్లాడుతున్న జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోన్ జడ్సీ అభిలాష అభినవ్



ఫతేనగర్ డివిజన్ శోభనాకాలనీ అక్షయ్‌ఎన్‌క్లేవ్ వద్ద మైనారిటీస్ మైక్రో ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేశ్, అసోసియేషన్ సభ్యులు

అవార్డుల ప్రదానం

విధుల్లో ఉత్తమ సేవ లందించిన జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్‌కు మెరి టోరియస్ అవార్డు అందజేస్తున్న కలెక్టర్ గౌతమ్

- జీడిమెట్ల, జనవరి 26(ఆంధ్రజ్యోతి)

కుత్బుల్లాపూర్ మండల ఉత్తమ వైద్యాధికారి వై.నిర్మలకు ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్ గౌతమ్

- కుత్బుల్లాపూర్, జనవరి 26(ఆంధ్రజ్యోతి)

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఆర్వోగా విధులు నిర్వహించిన పులి సైదులును మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉత్తమ ఎన్నికల అధికారిగా గుర్తించి శుక్రవారం కలెక్టర్ గౌతమ్ ప్రశంసా పత్రం అందజేశారు.

- కుత్బుల్లాపూర్, జనవరి 26(ఆంధ్రజ్యోతి)

విధుల్లో ఉత్తమ సేవలందించిన మేడ్చల్ డీటీవో కిషన్ నాయక్‌కు మెరిటోరియస్ అవార్డు అందజేస్తున్న కలెక్టర్ గౌతమ్

- పేట్‌బషీరాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి)

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని మేడ్చల్ జోన్ ట్రాఫిక్ జోన్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హెల్మెంట్ ధరించాలని సైబరాబాద్, అల్వాల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శివ శివానీ డిగ్రీ కళాశాల విద్యార్థులతో సినీ ప్లానెట్ నుంచి సత్యం ఎన్‌క్లేవ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని ఏసీపీ వెంకట్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.